పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో స్పర్శ చిత్రాల ప్రదర్శన

*పునరావాస వర్క్ షాపులో శిక్షణపొందిన 20మంది దృష్టి లోపమున్న కళాకారులు*

**హైదరాబాద్, జూన్ 4, 2019:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ దృష్టిలేమిగల కళాకారులచే చేయబడిన స్పర్శ చిత్రాల ప్రదర్శనను ఈ రోజు ఎల్విపిఇఐ ప్రాంగణంలో నిర్వహించారు.

స్పర్శ చిత్రాల అపురూప కళాఖండాలను ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ లో నిర్వహించిన వర్క్ షాపులలో ఈ కళారూపంలో శిక్షణపొందిన దృష్టిలోపమున్న 20మంది కళాకారులు సృష్టించారు.

కళ అనేది భాషలు, కాలం మరియు సంస్కృతులమధ్య అంతరాలను అనుసంధానించే ఒక మాధ్యమం. కానీ కళాసృష్టి చూపులేనివారికి అందుబాటులో ఉండదని పరిగణించబడుతూ, తరచుగా దానిని వారు అనుభవించకుండా మినహాయించడం జరుగుతున్నది. అంతేకాక, చూపులేనివారు రంగులను, ప్రధాన స్రవంతి చిత్రాల ద్విమితీయ లక్షణాలను గుర్తించలేకపోవడంవలన, కళను ఒక అభిరుచిగా చేపట్టకుండా వారిని నిరుత్సాహపరుస్తుంది.

ఈ సమస్యను పరిష్కరించే ప్రయత్నంలో ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ దృష్టిలేమిగల వ్యక్తులను సంఘటితంచేయగల స్పర్శ చిత్రాల రంగాన్ని అన్వేషించడం జరిగింది. కానీ, ఇది వారు ఈ చిత్రాలను కేవలం స్పర్శించడం మరియు అన్వేషించడానికే కాకుండా, వాటిని తామే తయారుచేయగలగడానికి అవసరమైన నైపుణ్యాలతో సిద్ధపరచవలసిన అవసరం ఉన్నది. దీనిని దృష్టిలో ఉంచుకుని, దృష్టిలేమిగలవారికి శిక్షణనిచ్చి, చివరిగా వారుకూడా స్వంతంగా స్పర్శ చిత్రాలను వేయగలిగేటట్లు చేయడానికి గతనెల రెండు వర్క్ షాపులను నిర్వహించారు. ఇది స్వచ్ఛంద కార్యకర్తల సహాయంతో, శిక్షకుల పర్యవేక్షణలో జరిగింది. మొత్తం 20మంది దృష్టిలేమిగల కళాకారులు ప్రదర్శనకు అర్హమైన అద్భుతమైన కళాఖండాలను రూపొందించారు.

ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ 27వ వార్షికోత్సవం సందర్భంగా, చూపున్న మరియు దృష్టిలోపమున్న వారందరూ కలిసి ఒకేచోట సమిష్టిగా కళను ఆస్వాదించి, దృష్టిలోపమున్న వ్యక్తుల నైపుణ్యం మరియు రస స్పందనలను ప్రశంసించడానికి స్పర్శ చిత్రాల ఒక ప్రదర్శనను నిర్వహించారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 180 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org వెబ్-సైట్: www.lvpei.org